


శనివారం 13 జూన్ 2026 పేజీలు : 16

# ప్రభుత్వ కళాశాలలో విద్యా ప్రమాణాలు మౌలిక వసతులు పెంచాలి



ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల్లో విద్యా ప్రమాణాల పెంపు దల, మౌలిక వసతుల కల్పన, రాబోయే విద్యా సంవత్సర ప్రణాళికలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల వారీగా విద్యార్థుల ప్రవేశాలు, అందు తున్న విద్యా సేవలు, పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు.

# మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలి



అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి

సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం

నేడు మంచిర్యాలలో 335 మంది వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడి

# సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

విధుల్లో నిర్లక్ష్యం వద్దు... అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దాం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





# గూడెం గుట్టకు ‘దివ్య’ శోభ!

-రూ.58 కోట్లతో సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

=నేడు శంకుస్థాపనకు రానున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు వివరాలు వెల్లడించిన మంచిర్యాల ఎమ్మెల్యే

# ఎన్‌హెచ్-63 గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను రద్దు చేసి బ్రౌన్‌ఫీల్డ్‌నే అమలు చేయాలి

**రైతులకు అన్యాయం జరిగితే తీవ్ర ఆందోళనలు తప్పవు**

**బీజేపీ నాయకుల హెచ్చరిక**



**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**జాతీయ రహదారి-63 నిర్మాణంలో ప్రస్తుత గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను రద్దు చేసి, గతంలో ప్రతిపాదించిన బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ ప్రకారమే రహదారి నిర్మాణం చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జ్యోతిబాపూలే ప్రాంగణంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బుస్స నరసింహ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి తులా మధుసూదన్‌రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ఆర్మూర్ నుంచి మంచిర్యాల కేతన్‌పల్లి వరకు ఎన్‌హెచ్-63 విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే 2018లో ప్రతిపాదించిన రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చి, 2023 గెజిట్ నోటిఫికేషన్‌లో కొత్త అలైన్‌మెంట్‌ను తీసుకురావడం వల్ల పెద్దఎత్తున రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ ద్వారా భూసేకరణ అవసరం లేకుండా, కేంద్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడకుండా రహదారి నిర్మాణం సాధ్యమయ్యేదని తెలిపారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తన ప్రభావాన్ని ఉపయోగించి బ్రౌన్‌ఫీల్డ్ మార్గాన్ని గ్రీన్‌ఫీల్డ్‌గా మార్పించారని ఆరోపించిన ఆయన, దీనివల్ల ఇప్పటికే ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులుగా ఉన్న రైతులు మరింత నష్టపోతున్నారని అన్నారు. రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అలైన్‌మెంట్ మార్పు చేయడం క్షమించరాని చర్య అని విమర్శించారు. ఈ సమస్యపై బాధిత రైతులతో కలిసి ఎన్‌హెచ్ఏఐ అధికారులను, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో ఢిల్లీలో కలిసినట్లు తెలిపారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు తీసుకువస్తే పాత బ్రౌన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సానుకూలంగా స్పందించినప్పటికీ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించకపోవడం బాధాకరమన్నారు. తన తండ్రి చేసిన తప్పును కొనసాగించకుండా ఎంపీ వంశీకృష్ణ వెంటనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను రద్దు చేసి, బ్రౌన్‌ఫీల్డ్ మార్గంలోనే రహదారి నిర్మాణం జరిగేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులకు జరిగిన అన్యాయం చరిత్రలో నిలిచిపోతుందని, రైతు వ్యతిరేక చర్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. శనివారం మంచిర్యాల పర్యటనకు రానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ఈ అంశంపై స్పందించి రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు బుస్స నరసింహ రాములు, బొలిశెట్టి తిరుపతి, దాస్య నాయక్, లగిశెట్టి కమలాకర్, కర్రి లచ్చన్న, గోళ సత్యనారాయణ, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. అలాగే బాధిత రైతులు చల్ల వెంకటేష్, తోట లక్ష్మన్న, తోట సత్యం, మీసా కొమరయ్య, శ్రీధర్, కొండవీటి శంకర్, గందె శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# బుక్స్, డ్రెస్సుల బలవంతపు అమ్మకాలు ఆపాలి

: ఎన్ఎస్ఎఫ్

రెగ్యులర్ డీఈవో లేక జిల్లా విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

డీఈవో కార్యాలయం ఎదుట ఎన్ఎస్ఎఫ్ నిరసన



**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ ఆరోపించారు. జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేయడానికి శుక్రవారం డీఈవో కార్యాలయానికి వచ్చిన ఎన్ఎస్ఎఫ్ నాయకులు, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి చూసినా జిల్లా విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ, జిల్లాలో రెగ్యులర్ డీఈవో లేకపోవడం వల్ల విద్యాశాఖ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తమ వద్ద నుంచే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయని, మార్కెట్‌లో వందల రూపాయలకు లభించే వస్తువులను వేల రూపాయలకు విక్రయిస్తూ భారీగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చినప్పటికీ తమ సమస్యలను వినే అధికారి లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే జిల్లాకు రెగ్యులర్ డీఈవోను నియమించి, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీ, బుక్స్-డ్రెస్సుల బలవంతపు అమ్మకాలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీఈవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జాబు ఆశిష్ కుమార్, అక్షిత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా సుష్మ





**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఈ.సీ మెంబర్ గా జన్నారం మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జక్కు భూమేష్‌లను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ నియమించారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కు సుష్మ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ జక్కు భూమేష్ లను ఆర్యవైశ్య సంఘం జిల్లా, మండల నాయకులు,వైశ్యులు తదితరులు అభినందించారు

## మంచిర్యాలలో పెయింటింగ్ కార్మికుల 144 గంటల (ఆరు రోజుల) బంద్‌కు పిలుపు



**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల ఏరియా పెయింటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15 (సోమవారం) నుంచి 20 (శనివారం) వరకు 144 గంటల పాటు (ఆరు రోజుల పాటు) సంపూర్ణ భవన నిర్మాణ పెయింటింగ్ పనుల బంద్ నిర్వహించాలని శుక్రవారం నిర్ణయించారు. సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, కార్మికులందరూ ఐకమత్యంతో వ్యవహరిస్తూ "కూలి గుత్తా రేట్ల బుక్కు"లో పేర్కొన్న రేట్ల ప్రకారం మాత్రమే పనులు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో సంఘం నిర్ణయించిన రేట్లకు కట్టుబడి ఉండాలని, కార్మికులందరూ బంద్‌లో పాల్గొని పెయింటింగ్ పనులను నిలిపివేసి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, కూలి రేట్ల అమలు కోసం ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. అలాగే సంఘ నిర్ణయాలకు విరుద్ధంగా పనులు చేసే వారిపై సంఘ నిబంధనల మేరకు రూ.10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పెయింటింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు మంచర్ల సదానందం, జిల్లా కార్యదర్శి ఎండి రఫీ, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, పట్టణ కార్యదర్శి తాళ్లపల్లి గని, పట్టణ సహాయ కార్యదర్శి రొడ్డ రవి, ముఖ్య సలహాదారులు గుడికందుల సంపత్, కమిటీ సభ్యులు గురవయ్య, గుడిపల్లి రాము, సురేష్, తిరుపతి, వినోద్, పరమాత్మ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.

డిసిసి వైస్ ప్రెసిడెంట్ గుర్రం మోహన్ రెడ్డి



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్నారని డిసిసి వైస్ ప్రెసిడెంట్ గుర్రం మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి కొత్త విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూలను బలోపేతం చేయడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, సాంకేతిక బోధన అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖ ను తన వద్దనే ఉంచుకోవడం హర్షించదగ్గ విషయాన్ని అన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో టీబీ క్యాంప్



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)**టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో గురువారం రోజు జన్నారం మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో టీబీ క్యాంప్ నిర్వహించారు. రెండు వారాలకు మించి జ్వరం ఉన్నవారికి, 60 సంవత్సరాల వయసు పైబడిన 101 మందికి ఎక్స్రే లు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, ఎంఎల్ హెచ్ పి పల్లవి, హెల్త్ అసిస్టెంట్లు పోచయ్య కమలాకర్,రషీద్ ఖాన్, ఏఎన్ఎం సౌభాగ్య, టీబీ సూపర్వైజర్ సురేష్ ఎక్స్రే టెక్నీషియన్ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలి. సర్పంచ్ వాసాల నరేష్



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ కోరారు. మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ వాసాల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కలిపించే మౌలిక వసతులపై వివరించారు. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా 8 మంది విద్యార్థులకు కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తిరుపతి, ముంజంపల్లి సాయి, ఉప సర్పంచ్ కోల దైవ పాల, పేరెంట్స్ అర్జున్, నాగరాజు, భాస్కర, సెక్రటరీ నయీం, కారొథరి సత్యం, లక్ష్మణ్, నాగలక్ష్మి, గీత, వనిత, స్వరూప, వెన్నెల పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో సన్నాహక సమావేశం

**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**జిల్లాలో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సన్నాహక సమీక్ష సమావేశంను శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల పర్యవేక్షకులతో నిర్వహించిన ఈ సమావేశంలో కార్యక్రమం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 72 వేల మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా 490 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐదేళ్లలోపు పిల్లల వివరాలను ముందస్తుగా నమోదు చేయడం, వ్యాక్సిన్ క్యారియర్లు సిద్ధం చేయడం, ఐస్ ప్యాక్స్ను అందుబాటులో ఉంచడం వంటి చర్యలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మైక్రో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి అధిక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చూడాలని సూచించారు.



ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న "స్టాప్ డయేరియా" కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ మాత్రలను అందుబాటులో ఉంచడంతో పాటు, ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం సహా ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్, సీహెచ్ఓలు, జిల్లా పల్స్ పోలియో సమన్వయ బృందం సభ్యులు కాకిరాల వెంకటేశ్వర్లు, రాందేవ్, పుట్ట సత్తయ్య, ఎం.డి. రషీద్, అల్లాడి శ్రీనివాస్, డీపీఓ ప్రశాంతి, డీపీహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, వ్యాక్సిన్ మేనేజర్ అఖిల్, జిల్లాలోని సూపర్వైజర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎస్బీ ఎస్ఐ జాడి గంగన్న మృతి




**జన్నారం,జూన్ 12 (ప్రజా జ్యోతి)** జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెంది న ఎస్బి ఎస్సైగా పనిచేస్తున్న జాడీ గంగన్న గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. రిటైర్మెంట్కు ఇంకా 14 నెలల సమయం ఉండగానే ఈ విషాదం చోటు చేసుకుంది. 1966 ఆగస్టు 12న జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో జన్మించిన గంగన్న 1989లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా విధుల్లో చేరారు. 2012లో హెడ్ కానిస్టేబుల్గా,2018లో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 26న ఎస్ఐగా ప్రమోషన్ పొంది ప్రస్తుతం రామగుండం ఎస్బీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానానికి చేరుకున్న గంగన్న మృతి పోలీస్ శాఖలో విషాదం నింపింది. గత 2 నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్తో అనారోగ్యానికి గురై హైదరాబాద్లో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చారు. శుక్రవారం మళ్లీ అస్వస్థతకు గురై కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా గుండెపోటుతో మృతి చెందారు.మృతదేహం వద్ద భార్య, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రామగుండం పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కమిషనరేట్ అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగు గంగన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంగన్న కుటుంబాన్ని అన్ని విధాల పోలీస్ శాఖ ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్లు తాను దగ్గరుండి ఇప్పిస్తానని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య అన్నపూర్ణతో పాటు వివాహితులైన ముగ్గురు కుమారులు ఉన్నారు.

## చిలాటిగూడలో బోరింగ్ మరమ్మత్తు పనులు సర్పంచ్ వినోద్ ఆధ్వర్యంలో పూర్తి

**ఆసిఫాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని చిలాటిగూడ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ ఏ.కోనే కార్ వినోద్ చొరవ చూపారు. గ్రామంలో చెడిపోయిన బోరింగ్కు శుక్రవారం మరమ్మత్తు పనులు చేపట్టి పునరుద్ధరించారు. గత కొన్ని రోజులుగా బోరింగ్ పనిచేయకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేయించారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య



తీరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ వినోద్ తెలిపారు. పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను 36 రోజుల్లోనే నిలబెట్టుకున్నారు

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి హామీ ఇచ్చిన కేవలం 36 రోజుల్లోనే శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం చాలా గర్వకారణమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.మంచిర్యాల లో గురువారం తన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, శుక్రవారం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. గూడెం దేవస్థానాన్ని రూ.70 కోట్లతో అభివృద్ధి చేయాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా, పిప్పిరి సభలో ప్రజల సమక్షంలో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు సంబంధిత మంత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు సింగరేణి కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రక్రియలో భాగంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు .మంచిర్యాల పట్టణంలోనే ఇంతమంది సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం ఎంతో సంతోషంగా



ఉందని, కార్మిక కుటుంబాలకు ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపే కార్యక్రమమని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీరాంపూర్ సింగరేణి ఓసీపీని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నారని, అనంతరం మంచిర్యాల పట్టణంలోని ప్రసిద్ధ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు .ఇక ఆదివారం మంచిర్యాల పట్టణంలోని పద్మావతి గార్డెన్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) అవగాహన శిక్షణ సమావేశంలో కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా ప్రాధాన్యతను కార్యకర్తలు, బీఎల్ఏలు సక్రమంగా ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముందుకు సాగుతోందని, మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

## ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పిట్ కమిటీ అధ్యక్షుడు సిరిపురం రాజేశం

**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**కోల్ ఇండియాలో అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలను సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పిట్ కమిటీ అధ్యక్షుడు సిరిపురం రాజేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. సింగరేణిలో గత 11 ఏళ్లుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా జీవనం సాగించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. చాలీచాలని జీతాలతో వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా కారుణ్య నియామక పత్రాలను అందజేసి కార్మిక



కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను కూడా గుర్తించి, వారికి హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయ్యేలా సింగరేణి యాజమాన్యంతో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సిరిపురం రాజేశం విజ్ఞప్తి చేశారు.

# పోడు భూములకు పట్టాలివ్వడంలో ప్రభుత్వం విఫలం

## రాందాస్ నాయక్



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)**గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకుడు నేతావత్ రాందాస్ నాయక్ విమర్శించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన పేదలను ప్రభుత్వం మోసం చేసిందని, అర్హులైన గిరిజన,గిరిజనేతరులందరికీ వెంటనే పోడు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి వేముల నరసయ్య, మండల నాయకులు బొడ కిషన్, చిందం రాజమౌళి ,బిక్కు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి గారు... సమస్యలు తీర్చండి సారూ .

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కే. చంద్రశేఖర్



**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మంచిర్యాల పర్యటన సంద ర్భంగా సింగరేణి కార్మికు లకు శుభవార్త ప్రకటించాల ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం హంగు ఆర్భాటాలతో ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి కార్మికులు గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, సంస్థ ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికుల సొంతింటి పథకాన్ని అమలు చేయడంతో పాటు, ఇన్‌కమ్ ట్యాక్స్ మరియు విజిలెన్స్ విచారణల పేరుతో మాజీ ఉద్యోగుల పిల్లల ఉద్యోగాల విషయంలో జరుగుతున్న వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మారుపేర్ల సమస్య కారణంగా ఉద్యోగాలు నిలిచిపోతున్న వారిపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని తీపి కబురు చెప్పాలని కోరారు. సింగరేణి కార్మికులపై ఇన్‌కమ్ ట్యాక్స్ భారం తీవ్రంగా ఉందని, ఒక్కో కార్మికుడి వేతనంలో నెలకు సుమారు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు ట్యాక్స్ కట్ అవుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో అలవెన్సులపై ఐటీ రీయింబర్స్‌మెంట్ కల్పించి కార్మికులకు ఉపశమనం కలిగించాల ని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రజాప్రతి నిధులు సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి, ఓట్లు సాధించిన తర్వాత వాటిని విస్మరిస్తున్నారని విమర్శించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి స్పందించి, వాటి పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) తరపున డిమాండ్ చేస్తున్నామని కస్తూరి చంద్రశేఖర్ అన్నారు.

## జన్నారం ఇంచార్జ్ ఎంఈవోగా రాజేందర్



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)** జన్నారం మండల ఇన్చార్జ్ ఎంఈవోగా వి. రాజేందర్‌ను వరంగల్ ఆర్జేడి మదన్మోహన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నడిమెట్లు విజయ్ కుమార్ మండల ఇన్చార్జ్ ఎంఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత కారణాలవల్ల తను ఈ అదనపు బాధ్యత నుంచి తప్పుకుంటున్నట్లు అధికారులకు రాతపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని, క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ ను పిఆర్టియు మండల అధ్యక్షుడు కట్ట రాజమౌళి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన సదస్సు





**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):** ఎన్నికల ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ముల్కల్ల రైతు వేదిక, గుడిపేట రైతు వేదికల్లో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. మండల తహసీల్దార్ శ్రీమతి పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంచిర్యాల నియోజకవర్గ నాయబ్ తహసీల్దార్ శ్రీ గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), సూపర్‌వైజర్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టి, ప్రతి బీఎల్వో ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు, తప్పులు లేకుండా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సీనియర్ సహాయకుడు సంజీవ్, మండల గిర్దావర్లు ప్రభు, మంగ, బీఎల్వోలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అధికారులు పేర్కొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్





విధుల్లో నిర్లక్ష్యం వద్దు... అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దాం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ అని, విధుల్లో నిర్లక్ష్యం వద్దని, అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు నిచ్చారు .పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే పోలీస్ దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు . ప్రతి శనివారం కమిషనరేట్‌లో పోలీస్ సిబ్బందిని నేరుగా కలిసి వారి సమస్యలు, వినతులు తెలుసుకుంటామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ సిబ్బంది, అధికారుల కోసం శుక్రవారం పోలీస్ దర్బార్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా హాజరై ఏఆర్ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దర్బార్‌లో చెప్పేందుకు సంకోచంగా అనిపించే విషయాలను నేరుగా కార్యాలయానికి వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఒక కుటుంబంలాంటిదని, అందరూ సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించి రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణతో పనిచేస్తే అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించిన సీపీ, చెడు వ్యసనాలు,చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించడం లేదా పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలీస్ యూనిఫామ్, శాఖపై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక ఆలోచనలు రావని అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా మానసిక, శారీరక ఒత్తిళ్లను అధిగమించవచ్చన్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, వ్యక్తిగత కారణాలతో ఏర్పడే ఒత్తిళ్లు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ప్రతి శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసే సిబ్బందిని కలుస్తామని సమస్యలు లేదా వినతులు ఉన్న వారు నేరుగా కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, సంపత్, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ సంస్కరణలు, సీపీఆర్ఎంఎస్ఈ బలోపేతం కు కృషి చేయాలి



ఏఐఏసీఈ ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్



**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**పెన్షన్ సంస్కరణలు, సీపీఆర్ఎంఎస్ఈ బలోపేతం కు కృషి చేయాలని ఏఐఏసీఈ ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్ సూచించారు .బొగ్గు పరిశ్రమకు చెందిన విశ్రాంత అధికారుల సంక్షేమం, పెన్షన్ వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) హైదరాబాద్ శాఖ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని హోటల్ ది చట్నీస్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు చెందిన విశ్రాంత అధికారులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఈసీఎల్ సీఎండీ బి.ఆర్. రెడ్డి, మాజీ ఎన్‌సీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) ఎ. మనోహర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏఐఏసీఈ చేస్తున్న కృషిని అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, వైద్య సమస్యల పరిష్కారానికి సంస్థ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఏఐఏసీఈ ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్ మాట్లాడుతూ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చుల నేపథ్యంలో బొగ్గు పెన్షనర్లకు సమగ్ర పెన్షన్ సంస్కరణలు అత్యవసరమన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ పథకానికి సంబంధించిన పెండింగ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం, సంబంధిత యాజమాన్యాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఆర్ఎంఎస్ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్య రీయింబర్స్‌మెంట్ పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విశ్రాంత బొగ్గు అధికారుల అనుభవం, నైపుణ్యాన్ని భావితరాలకు అందించేందుకు "ఏఐఏసీఈ వర్చువల్ యూనివర్సిటీ" ఏర్పాటు ప్రతిపాదనను వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్రాంత అధికారుల మధ్య పరస్పర అనుబంధం, సహకారాన్ని పెంపొందించేందుకు "ఏఐఏసీఈ కోల్ క్లబ్"ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెన్షన్ పునర్వ్యవస్థీకరణ, వైద్య సదుపాయాల మెరుగుదల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఏఐఏసీఈ కట్టుబడి పనిచేస్తుందని సభలో తీర్మానించారు. కార్యక్రమంలో పలువురు విశ్రాంత అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి అవసరమని అన్నారు.

# యూకే-భారత్ డీప్‌టెక్ భాగస్వామ్యానికి క్లౌడ్‌సీల్స్ ఊతం

## యూకేలో కీలక సమావేశాలు నిర్వహించిన సీఈఓ శ్రీనివాస్ పల్లె







మంచిర్యాల, 12, జూన్ (ప్రజా జ్యోతి):ఏఐ గవర్నెన్స్, కంప్లయన్స్, డీప్‌టెక్ పరిశోధన రంగాల్లో యూకే-భారత్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా క్లౌడ్‌సీల్స్ యూకే లిమిటెడ్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో సంస్థ ప్రతినిధులు ఇటీవల యునైటెడ్ కింగ్‌డమ్‌లో పలు కీలక సమావేశాలు నిర్వహించి తమ విస్తరణ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లారు. ఈ పర్యటన ద్వారా యూకే-భారత్ డీప్‌టెక్ కారిడార్‌లో ఏఐ గవర్నెన్స్, బాధ్యతాయుత ఆవిష్కరణలు, నియంత్రణా విధానాలకు సంబంధించిన సహకార అవకాశాలను మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఈ పర్యటన సందర్భంగా క్లౌడ్‌సీల్స్ సీఈఓ శ్రీనివాస్ పల్లె బ్రిటిష్ పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో లార్డ్ నాగరాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ, ముఖ్యంగా వరంగల్ ప్రాంతంతో అనుబంధం కలిగిన వ్యక్తి యూకే పార్లమెంటరీ, విధాన రూపకల్పన వ్యవస్థలో కీలక స్థాయికి చేరుకోవడం తెలుగు సమాజానికి గర్వకారణమని శ్రీనివాస్ పల్లె తెలిపారు. ఏఐ గవర్నెన్స్, బాధ్యతాయుత కృత్రిమ మేధస్సు, విధాన రూపకల్పన, సాంకేతిక ఆవిష్కరణల అంశాలపై ఇరువురి మధ్య విస్తృత చర్చలు జరిగాయని తెలిపారు. క్లౌడ్‌సీల్స్ సంస్థ లక్ష్యాలు, లార్డ్ నాగరాజు దృక్పథం మధ్య మంచి సమన్వయం కనిపించిందని అన్నారు. అలాగే యూకే డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ (డీబీటీ)లో ఏఐ స్పెషలిస్ట్ నైజెల్ విన్షిప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా క్లౌడ్‌సీల్స్ యూకేలో చేపట్టనున్న ఏఐ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు, ఏఐ గవర్నెన్స్, కంప్లయన్స్ ఆధారిత ఆవిష్కరణలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. ఏఐ భద్రత, నియంత్రణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలపై పనిచేస్తున్న సంస్థలకు యూకే ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని శ్రీనివాస్ పల్లె కొనియాడారు. యూకే ప్రపంచంలో బాధ్యతాయుత ఏఐ అభివృద్ధి, నియంత్రణా విధానాలు, డీప్‌టెక్ వృద్ధికి ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, అక్కడ తమ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఈ సమావేశాలు విశ్వాసాన్ని కల్పించాయని తెలిపారు .ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ వ్యాపార, ఆర్థిక సేవల రంగాల్లో విశిష్ట అనుభవం కలిగిన తరుణ్ ఘులాటిని కూడా ఆయన కార్యాలయంలో కలిశారు. క్లౌడ్‌సీల్స్ అభివృద్ధి ప్రయాణం, యూకే విస్తరణ ప్రణాళికలు, ఏఐ ఆధారిత గవర్నెన్స్, కంప్లయన్స్, డీప్‌టెక్ రూపాంతరాలపై విస్తృతంగా చర్చించారు. సంస్థ భవిష్యత్ లక్ష్యాలను అభినందించిన తరుణ్ ఘులాటి, క్లౌడ్‌సీల్స్ అభివృద్ధికి సహకరించేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సంస్థ తెలిపింది. రానున్న రోజుల్లో పరస్పర సహకార అవకాశాలపై మరిన్ని చర్చలు జరగనున్నాయని పేర్కొంది. అదేవిధంగా పర్యటన సమయంలో పలు పెట్టుబడిదారులు, వ్యూహాత్మక సలహాదారులు, వివిధ రంగాల భాగస్వామ్య సంస్థల ప్రతినిధులతో కూడా క్లౌడ్‌సీల్స్ బృందం సమావేశమైంది. ఈ సమావేశాలు సానుకూలంగా సాగాయని, త్వరలోనే మరిన్ని కీలక ప్రకటనలు వెలువడే అవకాశముందని సంస్థ వెల్లడించింది. యూకే ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్, యూకే-భారత్ వ్యాపార సంబంధాలను బలోపేతం చేస్తున్న డీబీటీ బృందాలకు క్లౌడ్‌సీల్స్ కృతజ్ఞతలు తెలిపింది. యూకే-భారత్ ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు ప్రస్తుతం భారత డీప్‌టెక్ సంస్థలకు వాస్తవ అవకాశాలుగా మారుతున్నాయని పేర్కొంది. ముఖ్యంగా ఏఐ గవర్నెన్స్, కంప్లయన్స్, ట్రస్ట్, భద్రత, సుస్థిరత, నియంత్రిత ఆవిష్కరణల రంగాల్లో భారత సంస్థలకు యూకే విస్తృత అవకాశాలను అందిస్తోందని అభిప్రాయపడింది.

**క్లౌడ్‌సీల్స్ గురించి .... సీఈఓ శ్రీనివాస్ పల్లె**

భారత డీప్‌టెక్ సంస్థలు యూకే ఆవిష్కరణల వ్యవస్థలో చురుకుగా భాగస్వామ్యం కావడానికి, బాధ్యతాయుత ఏఐ అభివృద్ధికి తోడ్పడడానికి, ప్రపంచవ్యాప్తంగా నియంత్రణా అవసరాలు మరియు పారిశ్రామిక అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలను రూపొందించడానికి ఇది సరైన సమయమని క్లౌడ్‌సీల్స్ సీఈఓ శ్రీనివాస్ పల్లె తెలిపారు .క్లౌడ్‌సీల్స్ యూకే-భారత్ డీప్‌టెక్ మరియు ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థగా ఏఐ గవర్నెన్స్, కంప్లయన్స్ ఆటోమేషన్, క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, డెవ్ఓప్స్, సైబర్ భద్రత, సుస్థిరత, బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణల రంగాల్లో సేవలు అందిస్తోంది. ట్రస్ట్ ఓప్స్, ఏఐ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా సంస్థలు, ప్రభుత్వాలు, నియంత్రిత పరిశ్రమలు కృత్రిమ మేధస్సును సురక్షితంగా, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకునే నేలా సహకరిస్తోందని క్లౌడ్‌సీల్స్ యుకే లిమిటెడ్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్ల పరిశీలన



మంచిర్యాల, 12,జూన్ (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు శుక్రవారం పరిశీలించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సింగరేణి కారుణ్య నియామకాల (డిపెండెంట్) ద్వారా ఉద్యోగాలు పొందిన, వృత్తి శిక్షణ కేంద్రం (వీటీసీ) పూర్తి చేసిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, శ్రీరాంపూర్ సింగరేణి జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తదితరులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ఆదివారం వేంపల్లి పద్మావతి గార్డెన్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన శిక్షణ సమావేశం ఏర్పాట్లను కూడా వారు పరిశీలించారు. సమావేశానికి హాజరయ్యే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాలి సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నేతల పిలుపు**



ఆసిఫాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం చిన్నబెండరా గ్రామంలో మాలి సంక్షేమ సంఘం నూతన గ్రామ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు వాడై బాబురావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ: గ్రామ అధ్యక్షుడిగా బెండారే వినేష్, ఉపాధ్యక్షుడిగా నీకురే సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మొహుర్లే సతీష్, కోశాధికారిగా టాక్రీ లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా మొహుర్లే శంకర్, సంయుక్త కార్యదర్శిగా మహాడోరే మారుతి ఎన్నికయ్యారు.కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునూలే నారాయణ, జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, డివిజన్ అధ్యక్షుడు గురునూలే మెంగజి, మండల ప్రధాన కార్యదర్శి వడై జ్యోతిబా, ప్రచార కార్యదర్శి సెండే సుధాకర్ హాజరై నూతన సభ్యులను అభినందించారు. గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ పెద్దలు, యువకులు, మాలి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటా: కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్

**ఇందిరమ్మ ఇంటి కోసం కృషి చేస్తా నని హామీ**



ఆసిఫాబాద్జూన్ 12 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ 1వ వార్డులో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ పేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ వెంటనే వారి నివాసానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.వర్షం కారణంగా ఇల్లు దెబ్బతినడంతో కుటుంబ సభ్యులు రాత్రంతా నిద్ర లేకుండా, సరైన ఆహారం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వారిని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో రెండో విడతలో వారికి ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రజలకు ఎలాంటి కష్టాలు, సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి అండగా ఉంటానని, ప్రజాసేవే తన లక్ష్యమని జాడి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆయన తక్షణ స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఉప సర్పంచ్ లాహు కుమార్ పర్యవేక్షణలో సైడ్ డ్రెయిన్ పనుల

వర్షాలు రాకముందే పనులు పూర్తి చేస్తాం: ఉప సర్పంచ్ వార్డు సభ్యుడు



**ఆసిఫాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమన గ్రామపంచాయతీ పరిధిలో నూతన సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. వర్షాకాలంలో రహదారులపై మురుగునీరు నిల్వ కాకుండా ఉండేందుకు పంచాయతీ నిధులతో ఈ పనులు చేపట్టారు.ఉప సర్పంచ్ లోబడే లాహు కుమార్, వార్డు సభ్యుడు మెస్రం విశేష్‌రావు పనులను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. జేసీబీ సాయంతో రహదారి పక్కన మట్టిని తొలగించి కాలువ నిర్మాణానికి అనువుగా స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. తొలగించిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లాహు కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో వర్షపు నీటి నిల్వ సమస్యను పరిష్కరించేందుకు డ్రెయిన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపే నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కూలిన వృక్షం తొలగింపు

సర్పంచ్ బాల్వంత్ నాయక్ చొరవతో పునరుద్ధరించిన రాకపోకలు





**కేరమేరి జూన్ 12 ప్రజా జ్యోతి** కేరమేరి మండలంలోని కరంజీవాడ గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. కరంజీవాడ నుంచి అనార్పల్లి వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రాథోడ్ బాల్వంత్ నాయక్ వెంటనే గ్రామస్తులతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని రహదారిపై పడిన వృక్షాన్ని తొలగించే చర్యలు చేపట్టారు. కొద్దిసేపట్లోనే చెట్టును తొలగించి రాకపోకలను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.ఇదిలా ఉండగా, భారీ వర్షం, గాలుల ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు రాత్రంతా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామస్తులు సర్పంచ్ బాల్వంత్ నాయక్ చొరవను అభినందించారు.

# మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలి

**అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి**

**సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

**నేడు మంచిర్యాలలో 335 మంది వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడి**





**మంచిర్యాల, 12 , జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు శుభవార్త అందించారు. సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు ప్రక్రియను అతి త్వరలో పునఃప్రారంభించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్‌బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు. సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావులేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని, మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమాన్యానికి సహకరించాలని కార్మికులకు సూచించారు. ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో నేడు (శనివారం 13 న ) జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు.

**మారుపేర్ల సమస్య పరిష్కారానికి చర్యలు.............**

సింగరేణిలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే న్యాయపరమైన సలహాలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు న్యాయ సలహాల ఆధారంగా సానుకూల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి.............**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. వీటిలో 555 ఎక్స్‌టర్నల్ పోస్టులు ఉండగా, 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను కల్పించామని చెప్పారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్‌లైన్ విధానంలో చేపట్టి వివాదరహితంగా అర్హులందరికీ అవకాశాలు కల్పించామని అన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని తెలిపారు . దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. అదేవిధంగా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి సింగరేణి ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటా చెల్లించామని తెలిపారు. గత రెండేళ్లలో రూ.1,500 కోట్లను లాభాల వాటా రూపంలో చెల్లించినట్లు వివరించారు .గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున, 2024-25 సంవత్సరంలో రూ.5,500 చొప్పున లాభాల బోనస్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రతి ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. గోదావరిఖనిలో క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు వివరించారు .తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసినట్లు పేర్కొన్నారు. అందువల్ల సింగరేణి కార్మికుల పట్ల తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత, కుటుంబాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

**విస్తరణతో మరిన్ని ఉద్యోగ అవకాశాలు...............**

రాబోయే రోజుల్లో సింగరేణిని బహుముఖంగా విస్తరించేందుకు, కొత్త బొగ్గు బ్లాకులు సాధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతో పాటు బొగ్గు ఉత్పత్తి పెంపు కోసం ప్రజా ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణిని విస్తరించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే పోటీ మార్కెట్లో సింగరేణి నిలదొక్కుకోవాలంటే ఉత్పత్తి, ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం యాజమాన్యం, కార్మికులు, అధికారులు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి.



**లక్షెట్టిపేట జూన్ 12(ప్రజాజ్యోతి).** లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి గ్రామానికి చెందిన అడప ఉమా అనే 51 సంవత్సరాల మహిళ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు గత నాలుగు సంవత్సరాల నుండి నడుము నొప్పి, కడుపునొప్పితో అవస్థ పడుతుంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కాలేదు. ఈనెల 10వ తారీఖున నొప్పులు అధికం కావడంతో అవి భరించలేక పంటకు కొట్టే పురుగుల మందు తాగి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి 108 లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించగా అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త అడప శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## తాండూర్‌లో మహాత్మ జ్యోతిబాపు పూలే నూతన వసతి గృహానికి శంకుస్థాపన చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి...



**తాండూర్ జూన్ 12 (ప్రజాజ్యోతి)** తాండూర్ మండల కేంద్రంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మహాత్మ జ్యోతిబాపు పూలే నూతన వసతి గృహానికి శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ నూతన వసతి గృహం నిర్మాణంతో విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వసతి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అనంతరం అధికారులు వసతి గృహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్, తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా, తాండూర్ మండల మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సీనియర్ నాయకులు గట్టు మురళీధర్ రావు. ఎస్ మహేందర్ రావు. పెద్ద బోయిన శంకర్. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచ్‌లు తాండూర్ మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు. ఈ వసతి గృహం నిర్మాణం పూర్తయిన అనంతరం మండలంలోని విద్యార్థులకు మరింత మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**ఎఫ్.డి.ఓ రామ్మోహన్**



**జన్నారం,జూన్12(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జన్నారం ఎఫ్ డి ఓ రామ్మోహన్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని టిడిసి నందు సమావేశం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన విజేతలకు మరియు రన్నరప్ లకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణ వన్యప్రాణి సంరక్షణ మరియు ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విశేష సేవలు అందించిన డాక్టర్ అనగందుల వెంకట్, విష్ణవ్, దేవేందర్,గోళ్ళ రాజమల్లు లను ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్వోలు సుష్మారావు లక్ష్మీనారాయణ డిఆర్ఓ సెక్షన్ ఆఫీసర్లు రవి నహిద గోవింద్ బీట్ అధికారులు వెంకటేష్,సాయి లను అటవీశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,వన సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం, ఇందనపెల్లి ఎఫ్ఆర్వో లు వికాస్, లక్ష్మీనారాయణ, సెక్షన్,బీట్ అధికారులు పాల్గొన్నారు

## ఖమనలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ నేడు

**పెద్ద ఎత్తున హాజరుకావాలని మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ పిలుపు**



**ఆసిఫాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి** భారత దేశ సామాజిక విప్లవ సూర్యుడు, అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే నూతన విగ్రహ విష్కరణ మహోత్సవాన్ని ఖమన గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, విద్య ద్వారా సామాజిక మార్పును సాధించాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహాత్మా పూలే సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సంస్కరణలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. జూన్ 13న సాయంత్రం 4:30 గంటలకు ఖమన గ్రామంలో నిర్వహించే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, యువతీ యువకులు, మహిళలు, ప్రజాప్రతి నిధులు, సామాజిక సంఘాల నాయకులు, మాలి సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహాత్మా పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని నారాయణ పిలుపునిచ్చారు

## పోయిన ఫోన్లు అప్పగించిన పోలీసులు




**రామకృష్ణాపూర్,జూన్ 12 (ప్రజా జ్యోతి):** రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను సీఈఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి సంబంధిత యజమానులకు పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, సీఈఐఆర్ ద్వారా బ్లాక్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె. శ్రీధర్, అఖిల్ రెడ్డి, రమ్యశ్రీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికై ఐదువేల రూపాయలు విరాళం ఎండి ఈసా.....

**బీరన్న దేవుడి ఆలయ నిర్మాణానికి చేయూత**



**తాండూర్ జూన్ 12 (ప్రజాజ్యోతి)** తాండూరు మండలం కొత్తపల్లి గ్రామంలోని బీరన్న దేవుడి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా ఐదు వేల రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. కురుమవాడ సమీపం లో పెద్ద ఎత్తున ఆలయ నిర్మాణ పనులు చేపడుతుండడంతో కురుమ కులస్తు సభ్యులందరూ కలిసి దాతల సహకారం కోరుతూ ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. బీరన్న పండుగలోపు గుడి నిర్మాణ పనులు పూర్తి కానున్నాయి వారన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐన. సిర్రం. పర్వాతలు. అన్నం. మల్లేష్ కి ఇవ్వడం జరిగింది..

## తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మద్దిబోయిన అర్జున్



**తాండూర్ జూన్ 12 ప్రజాజ్యోతి** తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తాండూర్ మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు మద్దిబోయిన అర్జున్‌ను నియమిస్తూ టీయూవీ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో నిజమైన ఉద్యమకారుల ను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వారికి అమలు చేసేంతవరకు పోరాడాలని సూచించింది. ఈ సందర్భంగా మద్దిబోయిన అర్జున్ మాట్లాడుతూ.. తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన టీవీయూ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ కి, వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ కి, జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం కి, మండల అధ్యక్షులు నిరంజన్ కి కృతజ్ఞతలు తెలిపారు. సూచించినట్టుగానే జిల్లాలో నిజమైన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వారికి అమలు చేసేంత వరకు పోరాడాతానని అన్నారు.

## పంచాయతీ సిబ్బంది బకాయిలపై కలెక్టరేట్ ముట్టడి

వెంటనే వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్




**ఆసిఫాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హరితకు వినతిపత్రం అందజేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ 53 వేల మంది పంచాయతీ సిబ్బంది 4 నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సీఎం ప్రకటించిన రూ.50 కోట్ల బడ్జెట్‌తో 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు, రూ.10 లక్షల బీమా, జీఓ 51 రద్దు చేయాలని కోరారు.కార్యక్రమంలో వెలిశాల కృష్ణమాచారి, జాడి మోరేశ్వర్, పెరక శ్రీకాంత్, గుండం శంకర్, మోర్లె నగేశ్, పుష్పలత, దుర్గా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ మోసాలు అరికట్ట వచ్చు గుర్తు తెలియని వ్యక్తులకు

**ఆధార్,పాన్ కార్డు, ఏటీఎం బ్యాంక్ అకౌంట్ వ్యక్తిగత వివరాలు తెలుపవద్దు**

**మావల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రోగ్రాం:**

**ఆదిలాబాద్ జిల్లా ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధామ్:**



**జూన్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టి సావర్గం గ్రామంలో మావల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎల్డియం ఉత్పల్ కుమార్ ధామ్ హాజరై మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డు వివరాలు తెలుపవద్దని సూచించారు. ఫోన్లకు వచ్చే మెసేజ్ లకు, వాట్సప్ లింక్ లకు, ఏపీకే ఫైల్స్ కు, రివార్డ్ ఫైల్స్ కు స్పందించ వద్దని తెలిపారు. ఓటిపి ఎవరికి షేర్ చేయొద్దని సూచించారు. అనుచిత ఫోన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. అవగాహన ద్వారానే సైబర్ మోసాలు అరికట్టవచ్చని సూచించారు. సైబర్ మోసాల పట్ల ఎలాంటి అనుమానం వచ్చిన స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మావాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

# గూడెం గుట్టకు 'దివ్య' శోభ!

-రూ.58 కోట్లతో సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

=నేడు శంకుస్థాపనకు రానున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు వివరాలు వెల్లడించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





**దండేపల్లి,జూన్ 12(ప్రజాజ్యోతి):**మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం అంతర్జాతీయ స్థాయిలో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారబోతోంది. ఆలయ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.58 కోట్ల భారీ నిధులను విడుదల చేసింది. ఈ సందర్భంగా గూడెం గుట్టపై మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

**నేడు మంత్రుల జైత్రయాత్ర..**

దేవాలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన మహోత్సవానికి సర్వం సిద్ధమైందని ఎమ్మెల్యే తెలిపారు. రేపు జరిగే ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల రద్దీకి అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌తో ఈ నిధులను ఖర్చు చేయనున్నట్లు వివరించారు.

**రూ.58 కోట్లతో చేపట్టే ప్రధాన పనులు ఇవే:**

ఘాట్ రోడ్డు: గుట్టపైకి భక్తుల రాకపోకల కోసం అత్యాధునిక ఘాట్ రోడ్డు నిర్మాణం.

పుష్కర ఘాట్లు: గోదావరి నది తీరాన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా సువిశాల స్నాన ఘట్టాల ఏర్పాటు.

వసతి గృహాలు: దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల బస కోసం ఆధునిక కాటేజీలు, నిరంతర తాగునీటి సరఫరా.

సుందరీకరణ: గూడెం ఆలయ పరిసరాల సుందరీకరణతో పాటు, క్యూలైన్ల క్రమబద్ధీకరణ.

**స్థానిక యువతకు ఉపాధి:**

"ఈ చారిత్రాత్మక అభివృద్ధి పనుల వల్ల గూడెం క్షేత్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుంది. భక్తుల తాకిడి పెరగడం ద్వారా స్థానిక ప్రజలకు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలి."

**కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యే**

**స్వామివారి సేవలో కలెక్టర్, ఎమ్మెల్యే..**

పత్రికా సమావేశం అనంతరం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాములు, దేవాలయ ఈఓ శ్రీనివాస్, గిరిజన కో-ఆపరేషన్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజమైన ఓటర్ల గుర్తింపే ఎస్ఐఆర్ లక్ష్యం

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం**

**బీఆర్ఎస్ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకం**

**నారదాసు లక్ష్మణ్‌రావు**



**ఆసిఫాబాద్, జూన్ 12 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమ్మేళనం, సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ తొంగల సత్యనారాయణ హాజరయ్యారు.ప్రత్యేక యాప్ ద్వారా సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నామని, జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని నారదాసు లక్ష్మణ్‌రావు తెలిపారు. గతంలో పుస్తకాల ద్వారా సభ్యత్వ నమోదు జరిగేదని, డిజిటల్ విధానంతో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ సూచనల మేరకు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో పాటు యువత, మహిళలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలపై అవగాహన ఉన్న వారినే సభ్యులుగా చేర్చుకోవాలని అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా నిజమైన ఓటర్లను గుర్తించి, మరణించిన వారు, వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమే లక్ష్యమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ, ఆ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్ స్థాయి సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో విద్యా ప్రమాణాలు మౌలిక వసతులు పెంచాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)**ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల్లో విద్యా ప్రమాణాల పెంపు దల, మౌలిక వసతుల కల్పన, రాబోయే విద్యా సంవత్సర ప్రణాళికలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల వారీగా విద్యార్థుల ప్రవేశాలు, అందు తున్న విద్యా సేవలు, పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసం స్థలకు తీసిపోని విధంగా నా ణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. రాబోయే పరీక్షల్లో వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యా పకులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. విద్యా ప్రమాణాల విషయం లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహిం చేది లేదని ఈ సందర్భంగా అ ధికారులను హెచ్చరించారు. అదేవిధంగా, విద్యార్థుల సౌక ర్యార్థం ప్రతి ప్రభుత్వ డిగ్రీ కా లేజీలో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ, ల్యాబ్ స దుపాయాలను మెరుగుపరచడంతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్‌లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశా ఖ అధికారి మాధవి, ఇంటర్మీ డియేట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర విద్యాశాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్‌లో సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి పర్యటన





**ఉపరితల గని పరిశీలన..**

**ఉత్పత్తి, ఉత్పాదకతపై ఉన్నతస్థాయి సమీక్ష**

**మంచిర్యాల,12, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో విస్తృతంగా పర్యటించి ఉపరితల గనిలో ఉత్పత్తి, ఉత్పాదకత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐకే ఓసీ ప్రాజెక్టును సందర్శించిన ఆయన బొగ్గు తవ్వకాల ప్రక్రియ, భారీ యంత్రాల పనితీరు, ఉత్పత్తి పురోగతి, భద్రతా ప్రమాణాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గనిలోని వివిధ విభాగాలను సందర్శించిన సీఎండీ, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని ఉత్పాదకతను పెంచడంతో పాటు భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బెల్లంపల్లి రీజియన్‌కు చెందిన జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి, ఉత్పాదకత, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఏరియాల్లో ప్రస్తుత ఉత్పత్తి పరిస్థితులు, లక్ష్యాల సాధన, కొత్త ప్రాజెక్టుల పురోగతి, యంత్రాల వినియోగం, బొగ్గు నిల్వలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు.సింగరేణి అభివృద్ధికి ఉత్పత్తి పెంపుతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సీఎండీ సూచించారు. ప్రతి ఏరియా నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేలా కార్యాచరణ రూపొందించాలని, భద్రత, నాణ్యత, ఉత్పాదకత విషయంలో రాజీ పడకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటన, సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (పా) గౌతం పొట్రు, డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణ, డైరెక్టర్ (పర్సనల్) వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్, జీఎం (కో–ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, జీఎం (పర్సనల్) కిరణ్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, మందమర్రి జీఎం రాధాకృష్ణ, బెల్లంపల్లి జీఎం రమేష్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, వివిధ ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.సీఎండీ పర్యటనతో శ్రీరాంపూర్, బెల్లంపల్లి రీజియన్లలో ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత వేగం చేకూరనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## కెరమెరీలో డాగ్ స్క్వాడ్‌తో గంజాయి తనిఖీలు

**పాన్ షాపులు, అనుమానితుల ఇళ్లలో సోదాలు**



**కెరమెరీ, జూన్ 12 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరీ మండల కేంద్రంలో గంజాయి విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు శుక్రవారం మధుకర్ ఎస్సై ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సాయంతో స్థానిక పాన్ షాపులతో పాటు గతంలో గంజాయి కేసుల్లో అనుమానితు లుగా ఉన్న వ్యక్తుల ఇళ్లలో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి గంజాయి లేదా ఇతర అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. మండలంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజల సహకారంతోనే గంజాయి నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు

## అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**జైనాథ్ సీఐ జి. శ్రావణ్**

**మహిళను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఇద్దరు నిందితు ల అరెస్ట్ – రిమాండ్**

**కిడ్నాప్ ఉపయోగించిన మోటార్ సైకిల్ స్వాధీనం**

**మహిళను అత్యాచారం చేయదానికి, కిడ్నాప్ చేసిన నిం దితులు**



**జైనథ్, జూన్ 12, (ప్రజా జ్యోతి)**జైనాథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నీరాల గ్రామం వద్ద మ హిళను అత్యాచారం చేయ డానికి దురుద్దేశంతో కిడ్నాప్‌కు యత్నించిన ఇద్దరు నింది తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జైనాథ్ సీఐ జి. శ్రావణ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఉత్తర ప్ర దేశ్ రాష్ట్రానికి చెందిన మహిళ ఈ నెల 8వ తేదీన రైలులో ఆదిలాబాద్‌కు చేరుకుంది. అ నంతరం ఉత్తరప్రదే శ్‌కు వెళ్లే మార్గం తెలియక ఇద్దరు వ్య క్తులను అడగగా, వారు దగ్గర్లో ఉన్న మరో రైల్వే స్టేషన్ వద్ద దింపుతామని చెప్పి తమ మోటార్ సైకిల్ పై ఎక్కించు కొని తీసుకెళ్లారు. నీరాల గ్రా మం సమీపానికి చేరుకున్న తర్వాత మహిళకు అనుమానం రావడంతో వాహనం ఆపాలని కోరగా, నిందితులు ఆమెపై దాడి చేసి అక్కడే వదిలివేసి వెళ్లిపోయారు. అనంతరం బాధితురాలిని స్థానికులు రిమ్స్ ఆసుపత్రికి తరలిం చగా, తనను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని జైనథ్ పో లీస్ స్టేషన్లో బాధితురాలు ఫి ర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు ఎ1. అశోక్ భూమన్న బట్టవార్ (40) పటాన్ గ్రామం, పాండర్కవాడ తాలూకా, యవత్మాల్ జిల్లా, మహా రాష్ట్ర, ఎ 2. సంజీవ్ నాగోరావ్ నవలే (45) వాణి తాలూకా, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్రలుగా గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానం ముందు హాజరు పరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ జి. శ్రావణ్ మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తులను నమ్మి వారి వాహనాల్లో ప్రయా ణించవద్దని, ఎలాంటి అనుమా నాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# బాధ్యతని మించిన దేశభక్తి లేదు, బాధ్యత అంటే ఏమిటి?

ట్రాఫిక్ రూల్స్ పాటించడం,రోడ్డుమీద చెత్త వేయకుండా ఉండడం పన్నులు కరెక్ట్ గా కట్టడం

పక్కన ఉన్న పేదవాడికి సాయం చేయడం ఇది నా సమస్యని

భుజాల మీద వేసుకోవడం బాధ్యత ఇదే నిజమైన దేశభక్తి:

రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ట్రైలర్ కృష్ణ రాంటెంకి::




**జూన్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం బట్పల్లికి చెందిన రైటింగ్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ట్రైలర్ కృష్ణ రామ్ టెంకి పత్రిక ప్రకటన విడుదల చేసి చరవాణి పై ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధితో మాట్లాడుతూ ...జెండా ఊపడం, నినాదాలు ఇవ్వడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం – ఇవన్నీ దేశభక్తి అనుకుంటాం. కానీ నిజమైన దేశభక్తి అంటే ఏమిటి? అది బాధ్యతతో మొదలవుతుంది. బాధ్యత లేని దేశభక్తి ఒక గొప్ప మాట, ఖాళీ నినాదం మాత్రమే.బాధ్యత అంటే ఏమిటి?బాధ్యత అంటే "ఇది నా దేశం, ఇది నా సమస్య" అని భుజాల మీద వేసుకోవడం. రోడ్డు మీద చెత్త వేయకుండా ఉండడం బాధ్యత. ట్రాఫిక్ రూల్స్ పాటించడం బాధ్యత. పన్నులు కరెక్ట్‌గా కట్టడం బాధ్యత. మీ పక్కన ఉన్న పేదవాడికి సాయం చేయడం బాధ్యత. ఇవి చిన్న చిన్న పనులే. కానీ కోటి మంది ఇలా చేస్తే దేశం ఎలా ఉంటుందో ఊహించండి.బాధ్యత లేని దేశభక్తి ప్రమాదం ఫేస్‌బుక్‌లో "భారత్ మాతా కి జై" అని రాసి, మరుక్షణమే పబ్లిక్ ప్రాపర్టీ పాడుచేసేవాళ్ళు ఎంతమంది లేరు? సరిహద్దులో సైనికుడు ప్రాణం ఇస్తున్నాడు అని చెప్పి, మనం మాత్రం ఓటు వేయకుండా, కరెంట్ బిల్లు కట్టకుండా, అవినీతికి సహకరిస్తూ ఉంటాం. ఇది దేశభక్తా? లేక దేశభక్తి ముసుగులో స్వార్థమా? దేశాన్ని బలహీనపరిచేవి బయటి శత్రువులు కాదు. మన బాధ్యతారాహిత్యమే. ప్లాస్టిక్ వాడి సముద్రాలు పాడుచేయడం నీళ్లు వృథా చేయడం, ఉద్యోగం చేసే చోట అలసత్వం చూపడం – ఇవన్నీ దేశద్రోహంతో సమానం. ఎందుకంటే మీరు మీ దేశ భవిష్యత్తునే పాడుచేస్తున్నారు.బాధ్యతే నిజమైన సేవ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పని అయిపోలేదు. అసలు పని ఇప్పుడే మొదలైంది. ఒక ఉపాధ్యాయుడు పిల్లలకు సరిగ్గా పాఠం చెప్పడం దేశభక్తి. ఒక డాక్టర్ రోగిని మనిషిలా చూడడం దేశభక్తి. ఒక రైతు నాణ్యమైన పంట పండించడం దేశభక్తి. ఒక క్లీనర్ వీధి ఊడ్చడం దేశభక్తి. సైనికుడు సరిహద్దు కాపాడుతాడు. మనం మన సరిహద్దు – మన ఇల్లు, ఆఫీస్, వీధి, ఊరు – కాపాడాలి. అదే మన డ్యూటీ. మీరు చేసే ప్రతి పని దేశానికి ఉపయోగపడేలా ఉంటే, మీరు చేసేదే దేశసేవ.

**"నేను" నుండి "మనం" వరకు**

దేశభక్తి అంటే "నేను గొప్ప" అనుకోవడం కాదు. "మన దేశం గొప్పగా ఉండాలి" అని తపించడం. దానికోసం మన అలవాట్లు మార్చుకోవడం. ప్లాస్టిక్ బ్యాగ్ వాడకుండా గుడ్డ సంచి తీసుకెళ్లడం. నీళ్లు వృథా చేయకుండా పొదుపు చేయడం. చిన్న లంచం ఇవ్వకుండా నిజాయితీగా ఉండడం. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడం ఇవి త్యాగాలు కాదు. ఇవి మన బాధ్యతలు. జెండా మన గుండెల్లో ఉండాలి. కానీ ఆ జెండాకి విలువ తెచ్చేది మన చేతుల్లో ఉంది. మన బాధ్యతలో ఉంది. దేశం అంటే మట్టి కాదు, మనుషులం మనమే. మనం బాధ్యతగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. బాధ్యతని మించిన దేశభక్తి లేదు. ఎందుకంటే బాధ్యతే దేశభక్తి యొక్క మొదటి మెట్టు అని రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ట్రైనర్ కృష్ణ రామ్ టెంకి అన్నారు.

# సీసీఐ కూల్చివేత అక్రమం





అన్యాయం .....

డిసిసి అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా జిల్లా కేంద్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిమెంట్ కార్మాగారం సిసిఐ ఏర్పాటు చేయడం జరిగింది కానీ బిజెపి నాయకులు సీసీఐ నిపునరు ద్ధరిస్తామని హామీ ఇచ్చి ఎంపీ, ఎమ్మెల్యే గా గెలిచి ఇప్పుడు సీసీఐ ని శాశ్వతంగా తుక్కుగా మార్చేస్తున్నారని డిసిసి అధ్యక్షుడు డా నరేష్ జాదవ్ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాపం స్థానిక బిజెపి ఎమ్మెల్యే, ఎంపీలదే అని అయన అన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఏక పక్ష ధోరణితో స్థానిక మున్సి పాలిటీ బకాయిలు రూపాయ లు 5 కోట్లు, విద్యుత్ బిల్లు 20 కోట్లు, స్థానిక అర్లి గ్రామ పంచాయతి బకాయిలు చె ల్లించకుండా, స్థానిక ప్రభు త్వాన్ని చట్టాలని గౌరవించ కుండా సీసీఐని స్క్రాప్‌కి టెండర్లు పిలిచి కూల్చి వేత పనులు ప్రారంభించడం చట్ట విరుద్ధం, అక్రమం ,అన్యాయమని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు సా జిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆది లాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, మాధవ్ పటేల్, గిమ్మ దీపక్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు గౌలి సంజయ్, దేవిదాస్ చారీ, అక్తర్ అలీ, చంద్ర శేఖర్,మందకిని, సంగీ త,గుడి హత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు, ఆదిలాబాద్ కాంగ్రెస్ రూరల్ మండలం అధ్యక్షులు వెంకట్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి, డేరా కృష్ణారెడ్డి, కౌన్సిలర్ లు జీషన్ , మెహ బూబ్, సర్పంచ్ లు జిల్లా కాం గ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవుడ్‌పల్లిలో గాలివాన బీభత్సం..

## దెబ్బతిన్న అంబేడ్కర్ భవనం

ప్రభుత్వ సహాయం అందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**కేరమేరి జూన్ 12 ప్రజా జ్యోతి** కేరమేరి మండలం దేవుడ్‌పల్లి లో కురిసిన భారీ గాలివానకు దేవుడ్‌పల్లి గ్రామంలోని అంబేడ్కర్ భవ నం పూర్తిగా ధ్వంసమైంది. భవనం పైకప్పు, నిర్మాణ భాగాలు తీవ్రంగా దెబ్బతిన డంతో సుమారు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లి నట్లు గ్రామస్తులు తెలిపారు. అంబేడ్కర్ భవనం గ్రామంలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమా లకు కేంద్రంగా ఉండేదని, గాలివాన కారణంగా అది ధ్వంసం కావడం బాధాకరమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందిం చి భవన పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకాలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)** ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఆయా పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించామాని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రీ-ప్రైమరీ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులకు ముఖా ముఖి (ఇంటర్వ్యూలు) నిర్వ హించారు. ఈ ఎంపిక ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తూ, అభ్యర్థుల నైపు ణ్యాలు, అర్హతలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే పిల్లలకు నాణ్య మైన పునాది విద్య అందించడంలో ప్రీ-ప్రైమరీ ఉపాధ్యా యుల పాత్ర అత్యంత కీలక మని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధనా ప్రమా ణాలను మరింత మెరుగు పరచేందుకు అర్హత, ప్రతిభ కలిగిన అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూలలో అభ్యర్థుల కమ్యూ నికేషన్ నైపుణ్యాలు, పిల్లలను ఆకట్టుకునే బోధనా పద్ధతులు, వారి వ్యక్తిత్వం, సేవా దృక్పథం వంటి అంశాలను ప్రధానంగా పరిశీలించినట్లు తెలిపారు. ఎంపి క ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా నిర్వహించబడు తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంటర్వ్యూ కమిటీ సభ్యులు, అభ్యర్థులు తది తరులు పాల్గొన్నారు.

## అమ్మ చెంత పులకించిన భక్తజనం..



**బాసర జూన్ 12(ప్రజా జ్యోతి), :** వేసవి సెలవులు అధికమాసం శుక్రవారన్ని పురస్కరించుకొని అమ్మవారి చెంత భక్తజనం పులకించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. గోదారి తీరం భక్తజన సందోహంగా మారింది. ఒకటవ ఘాట్ నుండి గంగ హారతి ఘాట్ వరకు భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. సెలవులు దగ్గర పడుతుండడం పాఠశాలలు ప్రారంభం కానున నేపథ్యంలో బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించేందుకు భక్తులు పోటెత్తారు.ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి దర్శనం క్యూలైన్లు భక్తులతో కీటకీటలాడాలి. అమ్మవారి దర్శనానికి రెండు గంటలకు పైగా సమయం పట్టడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆలయ అధికారులు భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. భక్తుడు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో ఆలయ అర్చకులచే అక్షరాభ్యాస పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా హోంగార్డులు ఆలయ సిబ్బంది పోలీసులు సేవలు అందజేశారు.

## సోన్ పాపిడి ఫ్యాక్టరీలో చోరీ కేసులో నిందితుని అరెస్ట్

**రూ.54,000 నగదు చోరీ రూ.40,000 నగదు రికవరీ**

**వ్యాపార సంస్థల యజమా నులు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి మావలా ఎస్ హెచ్ ఓ బి డి ప్రేమ్ కుమార్**




**మావల, జూన్ 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని సోన్ పాపిడి ఫ్యాక్టరీలో చోరీ కేసును మావల పోలీసులు ఛేదించారు.దస్నాపూర్‌లోని సోన్ పాపిడి ఫ్యాక్టరీ యజమాని తల్లిపెల్లి చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు, గత మార్చి 31న ఫ్యాక్టరీలోని టేబుల్ డ్రాయ ర్‌లో భద్రపరిచిన రూ.54,00 0 నగదును గుర్తుతెలియని వ్యక్తి డ్రాయర్ తాళం పగుల గొట్టి చోరీ చేసినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మావల ఎస్‌హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, సాంకేతిక ఆధారాలు సేకరించి, సాక్షులను విచారించి విస్తృత దర్యాప్తు నిర్వ హించారు. ఈ దర్యాప్తులో భాగంగా జూన్ 12న, మావల పోలీసులకు దొంగతనంకు సంబంధించిన అందిన విశ్వస నీయ సమాచారం మేరకు నిందితుడు భూపెల్లి సాయి (2 7), మావల గ్రామ నివాసిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు గతంలో ఫిర్యాదుదారుని ఫ్యాక్టరీలో కూలీగా పనిచేసినట్లు గుర్తించారు. నిందితుడి వద్దనుండి చోరీకి గురైన నగదులో రూ.40,000 నగదును తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి రిమాండ్ విధించింది. మిగిలిన నగదు రికవరీతో పాటు ఇతర నేరాల్లో అతని ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, వ్యాపార సంస్థల యజమానులు అధిక మొత్తంలో నగదు ను నిర్ల క్ష్యంగా ఉంచకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, సీసీటీ వీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# మొక్కలు పెంచడం మీ బాధ్యత

**పిల్లల భవిష్యత్తు మా బాధ్యత**

**జామినిలో జయ శంకర్ బడిబాట**



**ఆదిలాబాద్, జూన్ 12, (ప్రజా జ్యోతి)**ప్రతీ ఒక్కరూ మొక్క లు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీ సుకోవాలని, వారి పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తాము తీసుకుంటామని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సాత్నాలమం డలంలోని జామిని ప్రాథ మికో న్నత పాఠశాలలో బడిఈడు పిల్లలను బడికి పంపాలని త ల్లిదండ్రులకు మొక్కలు ఇస్తూ మొక్కలు పెంచడం మీ బాధ్య త, బడి పిల్లల భవిష్యత్తుమా బాధ్యత అంటూ మొక్కలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పా ఠశాలల గొప్పతనం నాణ్య మైన విద్య, విద్యార్థులకు అందిస్తున్న ఉచిత సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు జామినిలో "జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయురాలు సముద్రాల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల ప్రగతికి మెట్లుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యా యుల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పా ఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల యూని ఫారాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. జామిని ప్రాథమికో న్నత పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులు కల్పిస్తున్నా మని, విద్యార్థులకు బెల్ట్‌లు, షూస్, వైట్ యూనిఫామ్, పాఠశాల యూనిఫామ్ వంటి అదనపు సౌకర్యాలు కూడా అందిస్తు న్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చే ర్పించాలని కోరారు.ప్రస్తుతం జామిని పాఠశాలకు చుట్టు పక్కల గ్రామాలైన జునపాని, దత్త గూడ, మారు గూడ తదితర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు రావడం శుభ పరిణామమని ఆమె పేర్కొన్నారు. "మాపాఠశాలకు వచ్చి సౌకర్యాలు పరిశీలించండి, విద్యార్థుల ప్రతిభను గమనించండి, విద్యా నాణ్యతను తె లుసుకోండి గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పును చూసి మీపిల్లలను తప్పకుండా ప్రభుత్వ బడిలో చేర్పించండి" అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, క్రమశి క్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తెలుగుతో పాటు ఆంగ్ల మాధ్యమంలో కూడా బోధన జరుగుతోందని చెప్పారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభా రంగాల్లో విద్యా ర్థులను తీర్చిదిద్దే బాధ్యత త మదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెందూర్ ఇస్తారి, జయశ్రీ, పెంటపర్తి ఊశన్న ఉపాధ్యాయు లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని ప్రభుత్వ పాఠశా లల అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు.

# రైతులందరికీ పారదర్శకంగా ఎరువుల సరఫరా

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)**జిల్లాలోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు 'యూరియా బుకింగ్ యాప్'ను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఈ యాప్ లో నమోదు చేసుకుని, యూరియాను ముందస్తుగా బుక్ చేసుకొని కొనుగోలు చేయవచ్చని ఆయన సూచించారు. ఈ యాప్ ద్వారా కౌలు రైతులు, పట్టా పాసు పుస్తకం లేని రైతులు సైతం తమ మొబైల్ నంబర్ సహాయంతో సులువు గా నమోదు చేసుకుని యూరియా పొందే అవకాశం కల్పించినట్లు సూచించారు. గత సంవత్సరం పంట నమోదు లో రిజిస్టర్ కాని ఎన్ డి ఎస్ పిపి భూముల రైతులు, త మ పరిధిలోని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలని, తద్వారా తమసాగు విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా బుక్ చేసుకోవ చ్చని తెలిపారు. గతంలో న మోదు చేసిన మొబైల్ నంబర్‌లో మార్పులు ఉన్నా, లేదా యాప్ వినియోగంలో సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నంబర్‌ను నవీకరించుకోవాలని సూచించారు. నెట్‌వర్క్ ఇ బ్బందులు లేదా మొబైల్ సిగ్నల్ సరిగ్గా లేని ప్రాంతాల రై తులు, తమ సమీపంలోని రైతు వేదికల వద్దకు వెళ్లి యూరియా బుక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా వానకాలం-2026 సీజన్ నిమిత్తం 45,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాల కోసం హైదరాబాద్‌లోని వ్యవసాయ సంచాలకులకు సరఫరా ప్రణాళికలు పంపినట్లు వివరించారు. జిల్లాకు ఇప్పటి వరకు 27,227 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ప్రస్తుతం జిల్లాలో 23,233 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కాగా, ఇప్పటివర కు జిల్లా వ్యాప్తంగా 23,723 మంది రైతులు 95,645 బ్యాగులను బుక్ చేసుకోగా, అందులో 79,365 బ్యాగుల కొనుగోలు పూర్తయిందని వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం యూరియా మొబైల్ యాప్ ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, యాప్ వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 గంటల లోపుటోల్ ఫ్రీ నెంబర్ 1800-123-7157 ను సంప్రదించవచ్చని సూచించారు. ఇతరత్రా ఎలాంటి సమస్యలు తలెత్తినా జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 8977742855 కు ఫోన్ చేసి రైతులు తమ సందే హాలను నివృత్తి చేసుకోవా ల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు నాళం శ్రీనివాస్:-**



**కుంటాల జూన్ 12 (ప్రజాజ్యోతి)**హ్యానుమన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంటాల మండలం లింబా(కె)గ్రామంలో తూర్పు ముఖ హనుమాన్ ఆలయంలో మాజీ మంత్రి వ్యక్తి గత సహాయ కులు, నాళం శ్రీనివాస్, మూడవ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం అన్నదాన కారిక్రమం లో పాల్గొన్నారు,సర్పంచ్ సుంకరొళ్ల గీత మహేదర్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఆత్మ చేర్మెన్ సవ్వి అశోక్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, మాజీ ఎంపిటిసి గిరీష్, శ్రీకర్ రెడ్డి, సాయినాథ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆదిలాబాద్ జిల్లాలో ఇన్చార్జి మంత్రి జూపల్లి పర్యటన

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, ప ర్యాటక, సాంస్కృతిక శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు ఆదిలాబాద్ జిల్లా లో నేడు పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారులు పర్య టనా ఏర్పాట్లను పూర్తి చేశారు. మొదట మంత్రి ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు గుండా బయలు దేరి నిర్మల్ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభో త్సవం తో పాటు మాజీ మంత్రి దివంగత పి నర్సారెడ్డి విగ్రహావి ష్కరణ చేస్తారు. అనంతరం ఆయన ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గంలోని సిరికొండ మండలంరిమ్మ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను మంత్రి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం ఆయన ఆదిలాబాద్కు బయలుదేరి మధ్యాహ్నం పెను గంగా గెస్ట్ హౌస్ లో ఒక గంట సేపు విశ్రాంతి తీసుకుని అనం తరం మావ లలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం జిల్లా గ్రంథాలయ భవనం ఫస్ట్ ఫ్లోర్ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం బజార్ హత్నూర్లో నిర్మించ తలపెట్టిన గ్రంథాల యం భవనానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఇటీవల జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతి, యువ కులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేసి వారిని అభినందిస్తారు.

**విజయవంతం చేయండి**

నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న సంద ర్భంగా ఆయన పర్యటన కా ర్యక్రమాలలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పా ల్గొని విజయవంతం చేయా లని డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఒక ప్రకటనలో కోరా రు. నేడు 13 న ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటిం చ నున్న సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వం తం చేయాలని కోరారు.మంత్రి పర్యటన సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరగను న్నందున ప్రతి నాయకుడు, కార్యకర్త సమయపాలనతో హాజరై కార్యక్ర మం విజయ వంతం కావడానికి సహకరిం చాలని కోరారు.

## ప్రతి పేదవాడు సొంతింటిలో సుఖంగా జీవించాలి

**బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్**



**బజార్హత్నూర్ జూన్ 12, (ప్రజా జ్యోతి)** బజార్హత్నూర్ మండలంలోని భూతాయి గ్రామంలో గ్రామ సర్పంచ్ రజాక్ తో కలిసి రఫిక్ కి చెందిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో శు క్రవారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు గౌరవప్రదమైన నివాసం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచా యతీల్లో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేస్తూ ఆనందోత్సాహాలతో సంబురాలు జరుపుకుంటు న్నారాని. ప్రతి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతోందని ఆడే గజేందర్ అన్నారు. ఈ క్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ మల్లెపూల నరసయ్య మండల అధ్యక్షులు విట్టల్,మాజీ మండల అధ్యక్షులు జలకే పాండురంగ్, భూమన్న, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పాఠశాలల్లో చేరే విద్యార్థుల, పిల్లల కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంపు



**ఖానాపూర్, జూన్ 12: (ప్రజా జ్యోతి )** పాఠశాలల్లో చేరబోయే విద్యార్థులు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, ఖానాపూర్ లోని 'డాక్టర్ ఐశ్వర్య పిల్లల హాస్పిటల్' ఆధ్వర్యంలో ఈ నెల 14న, ఆదివారం ఉచిత పీడియాట్రిషియన్ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రముఖ పీడియాట్రిషియన్ డాక్టర్ గడ్డం చంద్రకిరణ్ (ఎండీ ) ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరంలో చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారన్నారు . ఈ సందర్భంగా ఓపీ (ఓపీ ) ఫీజును పూర్తిగా ఉచితంగా చూస్తామని అదనపు పరీక్షల అవసరం ఉంటే వాటిపై 40% రాయితీ, కంపెనీకి చెందిన బలానికి సంబంధించిన మందులపై 20% రాయితీ కల్పించనున్నామని తెలిపారు తల్లిదండ్రులు ముందుగా 7729813271 నంబర్కు ఫోన్ చేసి, తమ పిల్లల పేరుపై ఓపీ నంబర్ నమోదు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక శిబిరానికి పాఠశాలలో చేర్పించే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకొచ్చి ఉచిత ఆరోగ్యపరీక్షలు చేసుకోవాలని డాక్టర్ గడ్డం చంద్ర కిరణ్ కోరారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎం పీ జి. నగేష్





**ఇచ్చోడ, జూన్ 12, (ప్రజా జ్యోతి)** ఇటీవల ఇచ్చోడ మండల కేంద్రంలో కుంట ఆశాబాయి అనారోగ్యంతో మృత్యు చెందారు. ఈ విషయం తెలుసుకొని శుక్రవారం ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ ఇచ్చోడలోని ఆశమ్మ నివాసానికి కుటుంబ సభ్యులు కుంట నారాయణ రెడ్డి, కుంట శ్యామ్ సుందర్ రెడ్డిలను పరామర్శించారు. కుంట ఆశ బాయి చిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీ తో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి గంగాధర్ రావు, బీజేపీ మండల అధ్యక్షుడు టెహ్రారె రమేష్, మాజీ సర్పంచ్ సుభాష్ పాటిల్ హరణ్, మాజీ జెడ్పీటీ సీ కృష్ణ కుమార్, సీనియర్ నాయ కులు పెందూర్ తులసి రామ్, నానం రమణ, అంబేకర్ పాండు, సత్యప్రకాశ్, వెల్మా శ్రీనివాస్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు

**ఆదిలాబాద్ మార్కెట్ యార్డుల అభివృద్ధికి ఏకగ్రీవ తీర్మా నం ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమము దృష్టిలో ఉంచుకొని అదిలాబాదులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ ఎం సి)కి వచ్చే రైతుల శ్రేయస్సు, వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పలు ప్రతిష్టా త్మక అభివృద్ధి పనులను చే పట్టనున్నట్లు ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు వెల్లడించారు. గురువారం ఆయన అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలక వర్గం పలు అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్కు ప్రతిపాదనలు పంపాలని తీర్మానించింది.ఈ సమావే శంలో ప్రధానంగా రైతుల మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు కీలక పను లను ఏకగ్రీవంగా ఆమోదించారు. అన్నదాతలు మార్కెట్ యార్డుల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుం డా, వారికి పూర్తి సౌకర్యాలు కల్పించడానికే ఈ తీర్మానాలు చేసినట్లు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ జనరల్ బాడీ సమావే శంలో ఏఎంసీ వైస్ చైర్మన్ త న్వీర్ అహ్మద్ పటేల్, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మేస్త్రం పరమేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి (డిఎంఒ) గజానంద్ , సెలెక్షన్ గ్రేడ్ సెక్రటరీ విట్టల్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)**పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు నూతన నియమాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 'స్వచ్ఛ తెలంగాణ' ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. అలాగే వర్మి కంపోస్టు బెడ్స్ (వానపాముల ఎరువు తయారీ షెడ్డు)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను పకడ్బందీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పారి శుధ్యం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక జాగ్రత్త చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి పచ్చ, నీలం, ఎరుపు, నలుపు రంగుల బుట్టల్లో సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఇళ్ల నుండి సేకరించిన తడి చెత్తను గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్మి కంపోస్టు బెడ్స్‌కు తరలించి, నాణ్యమైన సేంద్రీయ ఎరువును తయారు చేస్తామని తెలిపారు. ఈ ఎరువు వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను లేదా చెత్తను తగలబెట్టడం, మురుగు కాలువలు, చె రువులు తదితర జలవనరుల్లో వ్యర్థాలను పడేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన జరిమా నాలు విధిస్తామని స్పష్టం చేశారు. భవన నిర్మాణ వ్యర్థాలు, మట్టి, ఇటుకలను రోడ్లపై పోసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపార సంస్థలు, హోటళ్లు, మార్కెట్లు, బస్టాండ్ల నిర్వాహ కులు తమ పరిసరాల్లో తప్ప నిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతను పాటించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవీం దర్ రాథోడ్, సీసీలు కార్తీక్, యాసిన్, స్వచ్ఛ భారత్ మిష న్ ప్రతినిధులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రజా ఉద్యమంలా కొనసాగాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గంజాయి రహిత జిల్లా నిర్మా ణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పట్టణ కౌన్సిలర్లకు, ఆరు మండలాల సర్పంచులకు సీసీటీవీ ప్రాధాన్యతలపై అవగాహన సదస్సు

నేరాల నియంత్రణ, ఛేదన, పరిశోధనలో సీసీటీవీ కెమెరాలు కీలకం

రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగంపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)**జిల్లాలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు ప్రజా ఉద్యమంలో కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపు నిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు ఒక ప్రజా ఉద్యమంలా కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదిలాబాద్ పట్టణ కౌన్సిలర్లు, ఆదిలాబాద్ రూరల్, జైనథ్, బీంపూర్, బేల, తాంసి, తల మడుగు మండలాల సర్పంచ్ లతో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సీసీటీవీ కెమెరాల అవ సరం, వాటి ద్వారా సమాజా నికి కలిగే ప్రయోజనాలపై ప్రజా ప్రతిని ధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణలోనే కా కుండా, నేరాల ఛేదన, దర్యాప్తు, నిందితుల గుర్తింపులో అత్యంత కీలక పాత్ర పోషిస్తు న్నాయని అన్నారు. జిల్లాలో గతంలో సీసీటీవీ ఫుటేజీ ఆ ధారంగా ఛేదించిన పలు నేరాలకు సంబంధించిన వీడియో లను ప్రదర్శించి, వాటి ప్రాము ఖ్యతను వివరించారు. నేరం చేసిన వారు ఎవరు అనేది నిర్ధారించడంలో, నేరం చేసిన పద్ధతి, నేరస్తులను కనుగొనే విధానం, మరో నేరం చేయకుండా అడ్డుకునే స్థితి సీసీటీవీ కెమెరాల వల్ల సాధ్యమవు తుందని వివరించారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి ప్ర ధాన కూడలిలో సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేసేలా ప్రజా ప్రతినిధులు ముందుండి కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందు కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ పిలు పునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడాల్సిన బాధ్యత సమాజం పై ఉందన్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సరైన చికిత్స ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకు రావ చ్చని, అలాంటి వారి సమాచారం పోలీసులకు అందిస్తేడి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందజేస్తామని తెలిపారు. గ్రామాల్లో గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్‌లకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్వి చక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ప్రజలకు తెలి యజేయా లని సూచించారు. గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజాప్రతినిధులను కోరారు. సదస్సులో పాల్గొన్న ప్ర జాప్రతినిధులు తమ గ్రామాలలో, వార్డుల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, ఆదిలా బాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీ శ్వర్ గౌడ్, సీఐలు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, బి.డి. ప్రేమ్ కుమార్, జి. శ్రావణ్, రహీం పాషా, స్థానిక కౌన్సిలర్లు, మండలాల సర్పంచ్‌లు, ఆర్ ఎస్ ఐ మహేష్, పోలీసు సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరత్వాడ భూ నిర్వాసితులకు నష్టపరిహారం. అందేలా కృషి

**-భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**



**బోథ్,జూన్,12 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని కరత్వాడ భూ నిర్వాసితులు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ.. కరత్వాడ ప్రాజెక్టు నిర్మించి ఆనాడు భూ నిర్వాసితులకు మోసం చేశారని నష్టపరిహారం అందేలా చూడాలని ఎమ్మెల్యే ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. తప్పకుండా కరత్వడ భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తారని భరోసా కల్పించారు.

# మహారాష్ట్ర సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు

**గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు**

**నార్కోటిక్ జాగిలం రోమాతో ప్రత్యేక తనిఖీలు**

**పిప్పర్ వాడ చెక్‌పోస్ట్ వద్దత నిఖీల్లో పాల్గొన్న**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లాను గంజాయి మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యా చరణను అమలు చేస్తోంది. ఇం దులో భాగంగా మహారాష్ట్ర సరిహద్దులోని పిప్పర్ వాడ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సా యంత్రం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వ హించారు. మహారాష్ట్ర రాష్ట్రం నుండి తెలంగాణలోకి ప్రవేశించే ప్రైవేట్ వాహనాలు, బస్సులు, కార్లు, ఇతర అనుమానాస్పద వాహనాలను క్షు ణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో నార్కోటిక్ జాగి లం రోమా తన ప్రత్యేక ఘ్రాణ శక్తితో వాహనాలను పరిశీలి స్తూ కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయిని ర్మూలనకు ప్రత్యేక బృందాలు, ఈగల్ టీం, నార్కోటిక్ జాగిలాల సహాయంతో నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 12 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1 లక్షా 58 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, గోదాములకు తరలించినట్లు వివరించారు. 1 లక్షా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించినట్లు పేర్కొన్నారు. 30 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంట దిగుబడి రాగా, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని మరో మూడు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి, డబ్బులను ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయగలిగామని చెప్పారు. రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు ఎరువుల కొరత రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరూ కూడా యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం 10734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు వారి అవసరాన్ని బట్టి యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రత్యేకంగా ఒక పోస్టరును అందుబాటులో ఉంచుతామని, ఇందులో ఎరువుల ధరలు, తదితర వివరాలు ప్రదర్శించబడతాయని అన్నారు. రైతుల వద్ద ఎరువుల కోసం అధిక ధరలు వసూలు చేస్తే, 8977751754 నంబరును సంప్రదించవచ్చునని వివరించారు. ఎరువుల దుకాణదారులు, రైతుల వద్ద నుంచి అధిక డబ్బులు తీసుకోరాదని హెచ్చరించారు. అధిక డబ్బులు తీసుకునే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇప్పటికే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున, ప్రజలకు ఈ ప్రక్రియపై మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమాలకే పరిమితమా?.. గ్రామంలో అక్రమాలు, స్కూల్‌ల వద్ద మద్యం విక్రయాలపై చర్యలు ఎప్పుడు?



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 12** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబర గ్రామపంచాయతీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మహేందర్, సీఐ వేణుగోపాల్, డీఎస్పీ అశోక్‌తో పాటు గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మద్యం సేవించడం వల్ల కలిగే అనర్థాలు, మహిళల భద్రత, సైబర్ నేరాలు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అయితే గ్రామస్తుల నుంచి మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు, మద్యం మత్తులో జరుగుతున్న గొడవలు, మహిళలపై వేధింపులు కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టడంలో సంబంధిత శాఖలు విఫలమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా గ్రామంలోని పాఠశాలల సమీపంలోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. విద్యార్థులు విద్యాభ్యాసం చేయాల్సిన ప్రదేశాల వద్దే మద్యం విక్రయాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సైతం విధులకు మద్యం సేవించి హాజరవుతున్నారనే ఆరోపణలు గ్రామంలో చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలు నిజమైతే అది విద్యా వ్యవస్థకే కళంకమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. “మద్యం తాగొద్దని వేదికలపై చెప్పడం సరిపోదు. గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయో అధికారులకు తెలియదా? స్కూల్ పక్కనే బెల్ట్ షాపులు నడుస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పిల్లలకు విలువలు నేర్పాల్సిన గురువులే మద్యం మత్తులో బోధిస్తే వారి భవిష్యత్తుకు బాధ్యత ఎవరిది?” అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమే అయినప్పటికీ, ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలపై క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోకపోతే అలాంటి కార్యక్రమాలు కేవలం ప్రసంగాలకే పరిమితమవుతాయని గ్రామస్తులు విమర్శిస్తున్నట్లు తెలుస్తోంది.గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు, స్కూల్‌ల సమీపంలోని బెల్ట్ షాపులు, మహిళల భద్రత, విద్యా వ్యవస్థపై వస్తున్న ఆరోపణలపై పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

## ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా సాయన్న బాధ్యతలు స్వీకరణ



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 12, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాదు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎన్.సాయన్న శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మ ర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మే నేజర్ రాజశేఖర్, మెకానికల్ ఫోర్ మెన్ శ్రీకర్, బస్ పాస్ ఇ న్చా ర్గ్ ఎస్ ఏహుస్సేన్, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**పెంబి సర్పంచ్ కు వినతి**




**ఖానాపూర్ జూన్ 12( ప్రజా జ్యోతి)** గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పెంబి మండల కేంద్ర సర్పంచ్ పెంబి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామికి మండల ఆశా వర్కర్లు వినతి పత్రం సమర్పించారు ప్రతి నెల వేతనం ఒకటవ తేదీన చెల్లించాలని ఫిక్స్డ్ వెతన కింద 18000 పెంచిన 1500 వెంటనే చెల్లించాలని ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు సమకూర్చేందుకు తమ తరఫున సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి సూచించాలని ఈ సందర్భంగా కోరారు స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ ఆశా వర్కర్లకు హామీ ఇచ్చారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని సన్మానించిన గౌడ గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన గౌడ బాంధవుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్ లు శుక్రవారం బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సత్కరించి గౌడ నిత్యాన్నధాన సత్రం జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్బంగా మంద వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముందుండి గౌడ జాతిని అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్ళాలని అన్నారు. రాజకీయ పార్టీలు ఏవైనా కాని గౌడ కులస్థులు ఐక్యంగా ఉండి గౌడ కులస్థుల సమస్యలపై పోరాడాలని కోరారు.మా గౌడ నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియామకం చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం అందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం అభివృద్ధి కమిటీ తరపున

# భూమి లేని పాపం.. కౌలు చేసిన నేరం శిక్ష మాత్రం ఉరి”

“పండించేది వాడు.. పరిహారం మింగేది వీడు – కౌలు వ్యవస్థలో కుళ్లిపోయిన న్యాయం”

“కౌలు రైతు పుట్టుక అప్పులో.. చావు ఉరిలో.. మధ్యలో పథకాల ఎండమావి”

“అన్నం పెట్టే దేవుడికి గుర్తింపు లేదు.. దండుకునే దయ్యాలకు పట్టాభిషేకం – కౌలు రైతు కథ.







**మామడ జూన్ 13 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న కౌలు రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తున్నది వీరే అయినా, ప్రభుత్వ పథకాలు, మద్దతు వ్యవస్థలు మాత్రం కేవలం పట్టాదారులకే పరిమితం కావడంతో దారుణమైన ఆర్థిక నష్టాలను. చవిచూస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కౌలు రైతులుఉన్నట్లు అంచనా. రాష్ట్ర వ్యవసాయ విస్తీర్ణంలో 40% పైగా వీరే సాగు చేస్తున్నారు. అయినా వీరికి అధికారికంగా ‘రైతు’ అనే గుర్తింపే లేదు. యాప్లో భూమి యజమాని పేరు ఉంటుంది కానీ, చెమట చిందించి పంట పండించే కౌలు రైతు పేరు ఉండదు. వానలు పడక పంట ఎండిపోతే నష్టపరిహారం ఆ పట్టాదారు ఖాతాలో పడుతుంది. నేను మాత్రం చేసిన అప్పులకు వడ్డీ కడుతురైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పంటల బీమా, యూరియా సబ్సిడీ, ఉచిత విద్యుత్.. ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం లబ్ధి పట్టాదారులకే చేరుతోంది. కౌలు రైతు మాత్రం అన్నింటికీ దూరంగా ఉంటున్నాడు. “బ్యాంకులు పట్టా లేకుండా రుణం ఇవ్వవు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర 24% నుంచి 36% వడ్డీకి అప్పు తెచ్చి పెట్టుబడి పెడుతున్నాం. వంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర ఉండదు. తెగుళ్లు, వర్షాభావంతో పంట నష్టపోతే పరిహారం దక్కదు. చివరికి అప్పులపాలై ఆత్మహత్యే శరణ్యం అనిపిస్తోంది”. పంట చేతికొచ్చిన తర్వాత కూడా కౌలు రైతుకు కష్టాలు తప్పవు. మార్కెట్ యార్డులో, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్మాలంటే భూమి పట్టాదారు పాస్బుక్, ఆధార్ కావాలి. కౌలు రైతుల ప్రధాన డిమాండ్ ఒక్కటే ‘కౌలు రైతు గుర్తింపు కార్డు. “మాకు పట్టాదారుల హక్కులు వద్దు. భూమి మీద హక్కు అడగడం లేదు. మేము సాగు చేస్తున్నామని ప్రభుత్వం గుర్తిస్తే చాలు. ఆ ఒక్క కార్డు ఉంటే బ్యాంకు రుణం వస్తుంది, పంట బీమా వర్తిస్తుంది, కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చు, నష్టపరిహారం నేరుగా మా ఖాతాలో పడుతుంది” అని 2023లో కౌలు రైతుల గుర్తింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి సర్వే చేయించింది. రాష్ట్రవ్యాప్తంగా 14.8 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు తేలింది. కానీ రెండేళ్లు గడిచినా ఆసర్వే నివేదిక అటకెక్కింది. గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. “కమిటీలు వేయడం, సర్వేలు చేయడం వరకే. అమలుకు వచ్చేసరికి భూ యజమానుల ఒత్తిడికి తలొగ్గుతున్నారు. కౌలు రైతుకు గుర్తింపు ఇస్తే భవిష్యత్తులో భూమిపై హక్కు అడుగుతారని పట్టాదారులు భయపడుతున్నారు ఆ భయంతోనే ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది”. ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో కూడా ‘పంట సాగుదారు హక్కుల చట్టం’ తీసుకురావాలి. 11 నెలలకు మించకుండా కౌలు ఒప్పందం చేసుకునేలా, ఎటువంటి భూ హక్కులు సంక్రమించకుండా చట్టబద్ధత కల్పించాలి. భూమి యజమాని, కౌలు రైతు ఇద్దరి ఆధార్ లింక్ చేసి ‘ధరణి’ పోర్టల్లో కౌలు ఎంట్రీ ఆప్షన్ ఇవ్వాలి. దీనివల్ల పథకాలు నేరుగా కౌలు రైతుకు చేరతాయి. గుర్తింపు కార్డు ఉన్న కౌలు రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించాలి.రాష్ట్రంలో పట్టాదారుల్లో 60% మంది వృద్ధులు లేదా ఉద్యోగాలు, వ్యాపారాల కోసం పట్టణాలకు వలస వెళ్లినవారు. వారి భూముల్ని కౌలుకు తీసుకుని సాగు చేసేది కౌలు రైతులే. వీరిని ఆదుకోకపోతే రేపు తిండి గింజల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తుంది. కౌలు రైతు బతికితేనే వ్యవసాయం బతుకుతుంది”. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి, అన్ని పథకాలు వర్తింపజేస్తేనే తెలంగాణ వ్యవసాయం సస్యశ్యామలం అవుతుందని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

## గంజాయి మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి

సత్తనపల్లి రైతు వేదికలో అవగాహన సదస్సు

**ఖానాపూర్ జున్ 12( ప్రజా జ్యోతి)** గంజాయి మత్తు పదార్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ అలవాటాలు గాంజా మత్తు వల్ల దుష్ప్రమాణాలు చెలరేగి ప్రజా ఆరోగ్యాలతో పాటు ప్రాణ నష్టం జరిగి కుటుంబాలు రోడ్డు పాలు అవుతాయని ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి రైతు వేదికలో అవగాహన సదస్సును పోలీస్ శాఖతోపాటు మండల ప్రజా పరిషత్ అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక ప్రత్యేక అధికారి గంగారెడ్డి స్పెషల్ టీం అధికారి మాదిగారి రాజశేఖర్ ఎల్ఈడి ద్వారా గాంజా మత్తు వల్ల జరిగే అనర్థాల గురించి సూచనలను ప్రదర్శన ద్వారా సందేశాలను చూయించారు గాంజా మత్తు



పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ఎంపీడీవో రాధా రాథోడ్ ఎంపీ ఓ చిక్యా ల రత్నాకర్ రావు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పోలీస్ శాఖ రోడ్డు భద్రత పై పలు విషయాలు వెల్లడించి ప్రమాదాల నివారణకు హెల్మెట్ సీట్ బెల్ట్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిపిఓ గంగారెడ్డి పాల్గొన్నారు

## దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

### రూ.50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**రాజన్న సిరిసిల్ల :** ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు.బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు.దివ్యాంగురాలైన సాగరిక,దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు.వారికి ప్రభుత్వ,ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు. కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు.ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు.పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది.కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు.జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు.భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారా లు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీరాజంను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

### అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అభినందించారు.తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుస్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు,బైపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్,సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో అసంపూర్తి పనుల నిర్లక్ష్యం

### డివైడర్‌లో ఇరుక్కున్న మూగజీవాలు

**అన్నపురెడ్డిపల్లి :** భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, తాజాగా సెంట్రల్ లైటింగ్ కోసం నిర్మించిన డివైడర్ కందకంలో ఒక గేదె ఇరుక్కుపోయి దయనీయ స్థితిలో ఉన్న దృశ్యం స్థానికులను కలచివేస్తోంది.?నిర్లక్ష్యానికి నిదర్శనం సెంట్రల్ లైటింగ్ కోసం తవ్విన గుంతను అలాగే వదిలేయడం వల్ల మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పనులు సకాలంలో పూర్తి చేయకపోవడమే కాకుండా, కనీస భద్రతా చర్యలు కూడా చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.?ప్రజాధనం వృథా – అధికారుల బాధ్యతారాహిత్యం కి?సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.? ఇలాంటి ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.?ప్రభుత్వ ప్రాజెక్టులు ప్రజల సౌకర్యం కోసం ఉండాలి కానీ, ఇలా మూగజీవాలకు మరణశాసనంగా మారడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?వెంటనే అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేయాలని, అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.